నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

17 వ వసంతంలోకి

గురువారం 22 ఫిబ్రవరి 2024




మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట

## ఎస్‌హెచ్‌జి గ్రూప్ రుణాలను నెల చివరి వరకు పూర్తి చేయాలి

### లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సత్యజిత్






వివరాలు 5లో

## శా య విజ్ఞానమే దేశ అభివృద్ధికి పునాది

- మూఢనమ్మకాలు చేతబడి, భానుమతి వంటి వాటిని నమ్మకూడదు
- విద్యార్థులు మూఢనమ్మకాలు వీడాలి

### – రూరల్ సీఐ శ్రీను




వివరాలు 4లో

## ఆడపడుచులకు ఆర్థిక చేయూత

### మహిళలు ఆర్థికంగా ఎదగాలి

తడ్కపల్లి గ్రామం లోని **15**మంది మహిళలకు కుట్టు మిషన్స్ పంపిణీ చేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



వివరాలు 3లో

## గర్ల్స్ హై స్కూల్‌లో కంప్యూటర్ ల్యాబ్‌నీ...

# ప్రారంభించిన ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రంలోని బాలికల పాఠశాలలో బుధవారం రోజున మాజీ మంత్రి , ఎమ్మెల్యే హరీష్ రావు కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పాఠశాల దినదిన అభివృద్ధి జరుగుతుందని అన్నారు. గతంలో ఈ పాఠశాల వర్షం వస్తే పెచ్చులు ఉడుతాయని బంద్ చేసేదని, నేడు కార్పొరేట్ స్కూల్ నీ తలదన్నేలా ఉందనీ తెలిపారు. 50లక్షల సిఎస్ఆర్ నిధులతో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేసుకున్నామని స్పష్టం చేశారు. త్వరలోనే ఈ పాఠశాలకు కంప్యూటర్ ఇన్స్ట్రక్టర్ ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

వివరాలు 2లో




## కులవృత్తులకు... ప్రభుత్వం తోడ్పాటు

- కమ్యూనిటీ ప్రహరీ నిర్మాణ పనులకు శంకుస్థాపన ఎమ్మెల్యే
- నవగ్రహ విగ్రహాల ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే..

### ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



వివరాలు 2లో

## ట్రాన్స్ఫార్మర్ పేలి ఎగసి పడుతున్న మంటలు



- నిలిచిపోయిన విద్యుత్.
- ట్రాన్స్ఫార్మర్ పక్కన ఆయిల్ ఉండడం వల్ల ఎగసి పడుతున్న మంటలు.
- ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కతో ఫోన్ లో మాట్లాడిన ఎమ్మెల్యే హరీష్ రావు.
- మంటలు ఆర్పేందుకు కృషి చేసిన ఫైర్ సిబ్బంది.

వివరాలు 2లో

## ఉపాధ్యాయుడు,విద్యార్థులపై కోతుల దాడి





బెజ్జంకి,సూర్యన్యూస్: మండల కేంద్రంలోని బాలికల ప్రభుత్వోన్నత పాఠశాలలో బుధవారం ఉపాధ్యాయుడిని, విద్యార్థులపై కోతులు దాడి చేశాయి.పాఠశాల సిబ్బంది తెలిపిన వివరాల మేరకు బాలికల ప్రభుత్వోన్నత పాఠశాల అవరణంలోకి కోతుల గుంపు ప్రవేశించింది.గుంపులోని కోతిపిల్ల కిటికిలో చిక్కుకోవడంతో రక్షించడానికి ప్రయత్నించిన ఉపాధ్యాయుడు సురేశ్ బాబుపై మరో కోతి దాడి చేసింది.దీంతో ఉపాధ్యాయుడి వీపుపై గాయమై తీవ్ర రక్తస్రావమైంది.గమనించిన పాఠశాల సిబ్బంది విద్యార్థుల సహాయంతో స్థానిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా వైద్యులు బాధితుడికి చికిత్స అందించారు.మరో ఇద్దరు విద్యార్థులపై కోతులు దాడి చేయగా పదవ తరగతి చదువుతున్న మణిదీప్ కు స్వల్ప గాయాలైయ్యాయి.కోతులు దాడి చేయడంతో పాఠశాలలో భయానక వాతావరణం నెలకొంది.అధికారులు స్పందించి కోతుల నివారణకు సత్వర చర్యలు తీసుకోవాలని బోధన సిబ్బంది,విద్యార్థులు వేడుకున్నారు.

# ట్రాన్స్ఫార్మర్ పేలి ఎగసి పడుతున్న మంటలు



- నిలిచిపోయిన విద్యుత్.
- ట్రాన్స్ఫార్మర్ పక్కన ఆయిల్ ఉండడం వల్ల ఎగసి పడుతున్న మంటలు.
- ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కతో ఫోన్ లో మాట్లాడిన ఎమ్మెల్యే హరీష్ రావు.
- మంటలు ఆర్పేందుకు కృషి చేసిన ఫైర్ సిబ్బంది.



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రంలోని ముస్తాబాద్ చౌరస్తాలో గల సబ్ స్టేషన్ లో 220 కె వి ట్రాన్స్ఫార్మర్ పేలిన సంఘటన బుధవారం రోజున నెలకొంది.పేలిన ట్రాన్స్ఫార్మర్ ప్రక్కనే కరెంట్ ఆయిల్ ఉండడంతో మంటలు ఒక్కసారిగా ఎగసి పడుతున్నాయి.ట్రాన్స్ఫార్మర్ పేలడం తో జిల్లా కేంద్రంలో విద్యుత్ సరఫరా నిలిచి పోయింది. ఈ సంఘటన తెలిసిన వెంటనే మాజీ మంత్రి , ఎమ్మెల్యే హరీష్ రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని గజ్వేల్, దుబ్బాక,హుస్నాబాద్ ఫైర్ స్టేషన్ ల తో మాట్లాడి మూడు ఫైర్ ఇంజన్లను రప్పించి మంటలను ఆర్పడానికి తగు చర్యలు చేపట్టారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కతో హరీష్ రావు ఫోన్ లో మాట్లాడి సంఘటన వివరాలు తెలిపారు.

# కులవృత్తులకు... ప్రభుత్వం తోడ్పాటు

మొదటిపేజీ తరువాయి...

బెజ్జంకి,సూర్యన్యూస్: కులవృత్తులకు కాంగ్రెస్ ప్రభుత్వం తోడ్పాటును అందిస్తుందని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు.బుధవారం మండల పరిధిలోని వీరపూర్ గ్రామంలో రూ.5 లక్షల నిధులతో చేపట్టనున్న విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీ భవనం ప్రహరిగోడ నిర్మాణ పనులకు సంఘ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.అనంతరం బేగంపేట గ్రామ ఎంపీటీసీ పోతిరెడ్డి స్రవంతి మధుసూధన్ రెడ్డి దంపతుల గృహప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు.అనంతరం బెజ్జంకి అనుబంధ గ్రామం పాపన్నపల్లిలోని ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద శివ పంచాయత,ధ్వజస్తంభ, నవగ్రహ విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా అరే క్షత్రియ సంఘం నాయకులు ఎమ్మెల్యేను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ముక్కీ స రత్నాకర్ రెడ్డి,ఒగ్గు దామోదర్,పులి కృష్ణ,చిలువేరు శ్రీనివాసరెడ్డి,అక్కరవేణి పోచయ్య,శానకొండ శరత్, జనగాం శంకర్,అయిలేని శ్రీనివాస్ రెడ్డి,రంగోని రాజు, రావుల నరసయ్య,తదితర నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

**మొక్కులు చెల్లించిన కవ్వం పల్లి అభిమాని..**

మానకొండూరు నియోజకవర్గం ఎమ్మెల్యేగా కవ్వంపల్లి సత్యనారాయణ ఎన్నికవ్వడంతో బేగంపేట గ్రామ హనుమాన్ ఆలయం వద్ద కవ్వంపల్లి అభిమాని వెన్నం రాజు 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కలు చెల్లించుకున్నాడు.అభిమాని రాజును కవ్వంపల్లి అభినందించారు.

**బాధిత కుటుంబానికి పరామర్శ....**

మండల కేంద్రానికి చెందిన లక్ష్మీనరసింహ దేవస్థానం కమిటీ మాజీ చైర్మన్ బోనాల రాజేశం కుమారుడు బోనాల ఉదయ్ అనారోగ్య కారణంతో మృతిచెందగా.మృతుని కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే కవ్వంపల్లి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పరామర్శలో స్థానిక కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# నియోజక వర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా

- చిన్న శంకరంపేట మండలంలో ఫిక్స్ డిపాజిట్ బుక్ ల పంపిణి
- ఘణపురం మండలంలోని వాడి గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు
- ప్రజలకు సేవలందించడమే ఎంఎస్ఎస్ఓ లక్ష్యం
- మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు



మెదక్ మెజార్ న్యూస్ ప్రతినిధి ; మెదక్ నియోజక వర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండడమే లక్ష్యం అని, నిరంతరం ప్రజలకు సేవలందించేందుకు మైనంపల్లి కుటుంభం అహర్నిషలు కృషి చేస్తుందని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. బుధవారం మెదక్ నియోజక వర్గంలో పలు కార్యక్రమాల్లో మైనంపల్లి హన్మంతరావు పాల్గోన్నారు. మొదటగా చిన్నశంకరంపేట మండల కేంద్రంలో చిన్నారుల పేరా 25 వేల రూపాయలు ఫిక్స్ డిపాజిట్ చేసిన పుస్తకాలను అందజేశారు. అనంతరం హావేళిఘణాపురం మండలంలోని వాడి గ్రామంలోని శివాలయం దేవాలయ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం హావేళిఘణపురం మండల కేంద్రంలో ఇంటర్నేట్ కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం పాపన్నపేట మండలంలోని వివాహా వేడుకలో ముఖ్యఅతిథిగా పాల్గోని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం మైనంపల్లి హన్మంతరావు మాట్లాడుతూ ప్రజలకు సేవలందించడమే ఎంఎస్ఎస్ఓ ముఖ్య ఉద్దేశ్యమని ఆయన పేర్కోన్నారు. అందులో భాగంగా చిన్నారులకు ఫిక్స్ డిపాజిట్ లతో పాటు మంచినీటి సమస్య లేకుండా నియోజక వర్గంలో నేటికి చాలా వరకు బోర్లు వేశామని ఆయన మరొకసారి గుర్తుచేశారు. అంతే కాకుండా మెదక్ నియోజక వర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఆయన పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్నశంకరంపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగా నరేందర్, అవుల గోపాల్ రెడ్డి, హావేళిఘణపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, పరుశురాం, అక్బర్, హావేళిఘణపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్కరు శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, భాస్కర్, వాడి ప్రతాప్ రెడ్డి, లింగం, బొజ్జ పవన్, సంగమేశ్వర్ తో పాటు తదితరులు పాల్గోన్నారు.

# గర్ల్స్ హై స్కూల్‌లో కంప్యూటర్ ల్యాబ్‌నీ... ప్రారంభించిన ఎమ్మెల్యే హరీష్ రావు

మొదటిపేజీ తరువాయి...

రాబోయే కాలం మొత్తం కంప్యూటర్ కాలమే కావున విద్యార్థులు వీటిని వినియోగించుకోవాలని సూచించారు. కంప్యూటర్ పరిజ్ఞానం జీవన విధానం లో భాగమైందని అన్నారు. జిల్లాలో ఎక్కువ మంది ఆడపిల్లలు చదివే పాఠశాల ఇదేనని అన్నారు. ఈసారి ఈ పాఠశాల పదవ తరగతి లో వందశాతం ఫలితాలు సాధించాలని కోరారు. విద్యార్థులు బాగా చదవండి భవిష్యత్ మీ చేతిలోనే ఉందనీ చెప్పారు. విద్యార్థులు నాకు ఇచ్చే రిటర్న్ గిఫ్ట్ పదిలో 10 జీ పి ఏ 100 శాతం మార్కులు సాధించడమే లక్ష్యంగా చదవాలని అన్నారు. సిద్దిపేట నియోజకవర్గం లో పదిలో ప్రథమ స్థానం లో నిలవాలని అన్నారు. నీటిని వృథా చేయవద్దు, అవసరం మేరకే వాడుకోవాలని తెలిపారు.

# సింగూరు నీటి విడుదలతో మంజీరా పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; సింగూరు నీటి విడుదలతో మంజీరా పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.జిల్లా ఎస్.పి డా.బి.బాలస్వామి ఐ.పి.ఎస్ బుధవారం నాడు మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి డా..బాలస్వామి ఐ.పి.ఎస్ మాట్లాడుతూ... సింగూరు నీటి విడుదలతో సింగూరు నుంచి ఏడుపాయల మీదుగా మెదక్ జిల్లాకు వచ్చే వరద నీటిని విడుదల చేయడంతో ఈ ప్రాంత ప్రజలు,రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా పోలీసు శాఖ అవసరమైన పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని ప్రస్తుతం నీరు సింగూరు నుంచి నీటిని విడుదల చేస్తున్నందున ఏడుపాయలలో నీటి ప్రవాహం వస్తున్నందున మంజీర నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నీటి ఉధృతి ఎక్కువగా ఉన్నందున ఈ ప్రాంతానికి ప్రజలు రాకుండా అవసరమైన కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని మంజీరా పరివాహక ప్రదేశాల్లో ఉన్న రైతులు,ప్రజలు అప్రమత్తంగా ఉండాలని... మంజీరా నది పరివాహ ప్రాంతాల్లో ఉండే పశువుల కాపరులు గొర్రెల కాపరులు తగు జాగ్రత్తలు పాటించాలని ఏమైనా ఇబ్బందులు ఉంటే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని ప్రజల యోగక్షేమాల కోసం ఎల్లప్పుడూ పోలీస్ శాఖ పని చేస్తోందని తెలిపారు. తమ తమ పోలీస్ స్టేషన్ ల పరిదిలలో డ్యామ్ లు, చెరువులు, కుంటలు, అలుగులు పారే ప్రదేశాలను గుర్తించి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అక్కడి పరిస్థితుల పై అధికారులకు తెలియజేయాలని విపత్కర పరిస్థితులు ఎదురైతే వెంటనే డయల్ 100 కానీ దగ్గర లోని పోలీస్ స్టేషన్ కి కానీ, పోలీస్ కంట్రోల్ రూమ్ 8712657888 కి సమాచారం ఇవ్వాలని అన్నారు.



# అయోధ్య వెళ్తున్న భక్తుల ప్రత్యేక వాహనాన్ని కాషాయ

## జండా ఊపి ప్రారంభిస్తున్న మండల బిజెపి అధ్యక్షులు



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేట నుండి అయోధ్యలో బాలరాముని దర్శనానికి వెళ్తున్న భక్తుల ప్రత్యేక వాహనాన్ని పెద్ద శంకరంపేట లోని రామాలయం వద్ద బుధవారం మండల బిజెపి అధ్యక్షుడు కాషాయ జండా ఊపి ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన భక్తులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. పెద్ద శంకరంపేట మండల పరిధిలోని ఆయా గ్రామాల నుండి బిజెపి నాయకులు భక్తులు అధిక సంఖ్యలో కామారెడ్డి నుండి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక ట్రైన్ లో అయోధ్యకు తరలి వెళ్లారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు శ్రావణ్ కుమార్. మంగలి కృష్ణ.. బుగుడాల కృష్ణ అర్ఎస్ఎస్ బాధ్యులు సీతారామారావు దేశ్పాండే.. వీరప్ప.. సంతోష్ కుమార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు...

# ఓ పరిశ్రమలో కార్మికుడికి ప్రమాదం

## కార్మికుడికి అండగా కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం పురపాలక సంఘం పారిశ్రామికవాడలోని ఓ ప్రైవేట్ పరిశ్రమ లో 6 నెలల నుండి బీహార్ రాష్ట్రానికి చెందిన జై ప్రకాష్ లాల్ హెల్పర్ గా పనిచేస్తున్నాడు గత డిసెంబర్ 7వ తేదీన పరిశ్రమలో ప్రమాదానికి గురయ్యాడు.యాజమాన్యం పట్టించుకోకపోవడంతో బీఆర్ఎస్ నాయకుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి కార్మికుని కుటుంబానికి అండగా నిలిచాడు బుధవారం కార్మికుని తీసుకొని పరిశ్రమ యాజమాన్యంతో చర్చలు జరిపారు పరిశ్రమ యాజమాన్యం కార్మికుడికి అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇవ్వడంతో వెనుతిరిగారు.ఆనంద్ కృష్ణారెడ్డి కార్మికుడికి తన సొంత నిధుల నుండి 9,000వేల రూపాయలు కార్మికుడికి ఇచ్చారు.ఈ సందర్భంగా అనంద్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ బొల్లారంలో పొట్ట చేతులు పట్టుకొని ఇతర రాష్ట్రాల నుండి కార్మికులు వివిధ పరిశ్రమల్లో పనిచేస్తున్నారని వారికి ఏదైనా ప్రమాదం జరిగినా యాజమాన్యం పట్టించుకోకపోయినా చూస్తూ ఊరుకోమని ఆయన హెచ్చరించారు.

# ఎంపిడిఓ రాములు వీడ్కోలు

## సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపీపీ ధమ్మగౌని రవీందర్ గౌడ్



జిన్నారం మేజర్ న్యూస్:ఇటీవల జిన్నారం మండలం ఎం పి డి ఓ రాములు జిన్నారం మండలం నుండి బదిలీ అయ్యి వికారాబాద్ లో విధులు నిర్వహిస్తున్నారు.ఆయన బదిలీ అయిన సందర్భంగా మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ధమ్మగౌని రవీందర్ గౌడ్ ఎంపీపీ హాజరయ్యారు.వారు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా ఎంపీడీఓ చేసిన సేవలను గుర్తుచేస్తూ మీలాంటి అధికారిని కోల్పోతున్నందుకు మేము ఎంతో బాధ పడుతున్నాం అని తెలిపారు.అలాగే నూతన ఎంపీడీఓ గా విధులు నిర్వహించబోతున్నారు అరుణ రెడ్డి ఎంపీడీఓ కి స్వాగతం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం పీ ఓ సంతోష్ కుమార్, సూపరిటెండెంట్ రాములు,ఎంపీటీసీ జనాభాయి, జిన్నారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ రెడ్డి, జిన్నారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డే కృష్ణ. యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యనగండ్ల నరేందర్. కోరబోయిన నరేష్,. వివిధ గ్రామాల పంచాయతీ సెక్రటరీలు మరియు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్ఎస్సిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి : డిఈఓ రాధా కిషన్

పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : ( ఎస్ఎస్సి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా విద్యాధికారి రాధా కిషన్ అన్నారు. బుధవారం పెద్ద శంకరంపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్,ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాలలో ఆయన ఎస్ఎస్సి విద్యార్థులతో మాట్లాడి విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజనం పరిశీలించారు. విద్యార్థులకు మాథ్స్, సైన్స్ ,తెలుగు విషయాలపై ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు పరీక్షలు అంటే భయాందోళనలు చెందవద్దని, ప్రశాంతంగా పరీక్షలు రాసి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. కార్యక్రమంలో మండల అధికారి వెంకటేశం , రాజేశ్వర్, విటల్, ప్రిన్సిపాల్ విఠల్ నాయక్, ప్రసన్నకుమార్ ,విజయ్ కుమార్ తదితరులు ఉన్నారు. ఫోటోరైట్ అప్21నిటజు17-350079: పెద్ద శంకరంపేట లో ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న డీఈఓ రాధా కిషన్



# ఆడపడుచులకు ఆర్థిక చేయూత

మహిళలు ఆర్థికంగా ఎదగాలి...

## తడ్కపల్లి గ్రామం లోని 15మంది మహిళలకు కుట్టు మిషన్స్ పంపిణీ చేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : మహిళలు గొప్ప చైతన్య స్ఫూర్తి ఉంటుందని.. మహిళలు ఆర్థికంగా ఎదగాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు.. బుధవారం రోజున సిద్దిపేట అర్బన్ మండలం తడకపల్లి గ్రామం లోని 15 మంది మహిళ లకు ఇటీవల ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ ఇచ్చామని, వారికీ ఉచితంగా కుట్టు మిషన్ కూడా పంపిణీ చేయడం చాలా సంతోషం గా ఉందన్నారు... గ్రామం లో జ్యుట్ బ్యాగ్ ల తయారు చేస్తూ ఆర్థికంగా ఎదగాలని, మహిళ లు ఆర్థిక చేయూత గా ఈ కుట్టు మిషన్స్ ఇస్తున్నామని చెప్పారు... వీటిని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు.

# శిలా ఫలకం విధ్వంసం



మిరుదొడ్డి / సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : విగ్రహావిష్కరణ చేసిన కొన్ని గంటల్లోనే శిలాఫలకం విధ్వంసం అయిన సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది.వివరాలలోకి వెళితే మండల కేంద్రంలో మంగళ వారం రోజున దుబ్బాక నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఇందిరాగాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు.అదే రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు శిలా ఫలకం విధ్వంసం చేయడం తో పలు అనుమానాలు కలుగుతున్నాయి.

**పోలిస్ లకు ఫిర్యాదు చేసిన మండల పార్టీ అధ్యక్షుడు : మద్దెల రాజేశం**

శిలా ఫలకం విధ్వంసం అయిన విషయం తెలిసిన వెంటనే కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మద్దెల రాజేశం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

**పోలీస్ ల వివరణ**

ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్ ఐ పరుషరాములు తెలిపారు.

# నూతన డిటిఓగా వేణు



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : సిద్దిపేట నూతన డిటిఓ గా బాధ్యతలు చేపట్టిన వేణు, ఎంవిఐలు కొండలరావు హుస్నాబాద్, క్రిస్టఫర్ గజ్వేల్, శంకర్ నారాయణ, సిద్దిపేట, ఏఎంవిఐ సంతోష్ రెడ్డి, బుధవారం రోజున పోలీస్ కమిషనర్ అనురాధ ను మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ సందర్భంగా ఇరువురు అధికారులు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి చర్చించుకున్నారు. మరియు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనల గురించి సమిష్టిగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సి పీ సూచించారు.

# శా యి విజ్ఞానమే దేశ అభివృద్ధికి పునాది

- మూఢనమ్మకాలు చేతబడి, భానుమతి వంటి వాటిని నమ్మకూడదు
- విద్యార్థులు మూఢనమ్మకాలు వీడాలి

## – రూరల్ సీఐ శ్రీను



సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్: శా యి సైన్స్ విజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందుతున్న తరుణంలో ఇప్పటికీ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మూఢనమ్మకాలు నమ్మడం దురదృష్టకరమని, విద్యార్థి దశలోనే మూఢనమ్మకాలను వీడుతూ సమాజాభివృద్ధికి కృషి చేయాలని సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను అన్నారు. బుధవారం మండల పరిధిలోని రాఘవపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ ఆదేశాల మేరకు మూఢనమ్మకాల నిర్మూలన, విద్యా ఆవశ్యకత, మహిళల రక్షణ అనే అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ శ్రీను మాట్లాడుతూ విద్యార్థి దశలోనే మూఢనమ్మకాలు నమ్మకూడదని, సమాజాభివృద్ధికి కృషిచేయాలని అన్నారు. దొంగ స్వాములు, భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని ఆర్థికంగా మోసం చేస్తున్నారని తెలిపారు. అనంతరం సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు ఉప్పులేటి నరేష్ మాట్లాడుతూ దయ్యాలు, భూతాలు, మంత్రాలు అన్ని బూటకం అని, సైనికుడిలా విద్యార్థులు ముందుకు నడవాలన్నారు. విద్యార్థి దశలోనే ఉన్నత చదువులతో విద్యార్థుల తల్లిదండ్రుల లక్ష్యాలను నెరవేర్చాలని సూచించారు. సైన్స్ మ్యాజిక్ షో నిర్వహించిన నరేష్ కత్తిని కడుపులో గుచ్చుకోవడం, విద్యార్థి చేతిపై కిరోసిన్ తో కాల్చడం, నోట్లో మంటలు లేపడం, గాలిలో విభూది సృష్టించడం, పేపర్లు కాల్చి చాక్లెట్లు చేయడం, విద్యార్థి వాచ్ ను మాయం




చేసి రింగు తీసి ఇవ్వడం లాంటివి అనేక ప్రదర్శనలు నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై అపూర్వ రెడ్డి, ఏఎస్ఐ పరమేశ్వరి, పోలీస్ సిబ్బంది రవిరాజ్, రాజు, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు చంద్రమౌళి, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# లారీ డ్రైవర్ ఆ జాగ్రత్త బాలుడు మృతి



కొండపాక మేజర్ న్యూస్ : లారీ డ్రైవర్ ఆ జాగ్రత్త వల్ల నిండు నూరేళ్లు జీవించవలసిన బాలుడు ఆరు సంవత్సరాలకే విగజీవులయ్యాడు కుకునూరు పల్లి ఎస్ఐ శ్రీనివాస తెలిపిన ప్రకారం కొండపాక మండలం అంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన తాళ్లపాక లావణ్య తన కుమారులతో కలిసి మాతపల్లి గ్రామంలో తమ తల్లి గారి ఇంట్లో బోనాల పండుగకు వెళ్లడానికి ఇద్దరు కుమారులతో కలిసి వెళ్లినట్లు తెలిపారు కుక్కునూరు పల్లి లో బస్సు దిగి మాత పెల్లి వైపు వెళ్లడానికి రోడ్డు దాటుతున్న క్రమంలో హైదరాబాదు నుండి సిద్దిపేట వైపు వెళ్తున్న ఏపీ 01 డబ్ల్యూ3215 నెంబర్ గల లారీ రిత్విక్ అనే ఆరు సంవత్సరాల బాలుని ఢీకొనట్లు తెలిపారు బాలునిపై లారీ వెళ్లడంతో అక్కడే నుంజరుజైన రిత్విక్ మృతదేహాన్ని చూసి తల్లి తన రోదనలు చూచి పలువురు కంటతడి పెట్టి తట్టుకోలేకపోయారు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు అయితే తెలిపారు లారీ డ్రైవర్ ఆసిఫాబాద్ కొమురం భీం జిల్లా జిల్ల చెందినవాడు గా గుర్తించారు తల్లి లావణ్య ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్ కె. నగేష్ పై కేసు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఎస్సైని కోరినట్లు తెలిపారు

# విద్యార్థులు శ్రద్ధతో చదవాలి ఎంఈఓ బుచ్చ నాయక్



రేగోడు సూర్య– మేజర్ న్యూస్: పదో తరగతి పరీక్షలకు నెల రోజులు గడు మాత్రమే ఉందని విద్యార్థులు శ్రద్ధతో చదువుకోవాలని ఎంఈఓ బుచ్చ నాయక్ సూచించారు. మండల కేంద్రమైన రేగోడు లో బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కేజీబీవీ బాలికల పాఠశాల, మండలంలోని జగిర్యాల ఉన్నత పాఠశాలను ఎంఈఓ సందర్శించి పరిశీలించారు. రేగోడు ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీవీలకు, సెల్ ఫోన్ లకు విద్యార్థులు దూరంగా ఉండి శ్రద్ధతో చదువుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు శత శాతం విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యేవిధంగా విద్యాబోధన అందించాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేక అధికారిని స్వయంప్రభ, హెచ్ఎం సుశీల, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# వివాహ వేడుకల్లో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి



నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మండల్ అనంత్ సాగర్ గ్రామానికి చెందిన సంగారెడ్డి కూతురు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ళ.చంద్రశేఖర్ రెడ్డి అలాగే నారాయణఖేడ్ మున్సిపాలిటీకి చెందిన గడ్డ నగేష్ కూతురు వివాహం మా ఫంక్షన్ హాల్ లో జరుగగా అ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ళ.చంద్రశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ ఎంపిటిసి పండరి రెడ్డి పిఎసిఎస్ వైస్ చైర్మన్ అంజిరెడ్డి హన్మ రెడ్డి శివ రెడ్డి హన్మంత్ మోహన్ రెడ్డి జైపాల్ రెడ్డి మాజీ ఎంపిటిసి నరసప్ప బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ పథకంలో పనిచేసి సంవత్సరాలు గడుస్తున్న కూలీలకు అందని నయా పైసా

### చిడిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు

రాయపోల్, మేజర్ న్యూస్: ఉపాధి హామీ పథకంలో సంవత్సరం,రెండు సంవత్సరాల క్రితం పనిచేసిన కూలీలకు రూపాయి అందని నయా పైసా అని దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు అన్నారు. బ్యాగరి వేణు బుధవారం నాడు రాయపోల్ మండల్, పెద్దాఆరేపల్లె, రాంసాగర్,కొత్తపల్లి వివిధ గ్రామాల్లో ఉపాధి హామీ పని నడుస్తున్న చోటికి బ్యాగరి వేణు వెళ్లిన సందర్భంగా కూలీలు ఎండకు ఎండి చేతులకు పోక్కులు వచ్చేటట్టు చేసిన పనులకు సంవత్సరాలు గడుస్తున్న వేతనాలు రాలేదని కూలీల గోసలను వేణు కు వెల్లడించారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ పెద్దఅరేపల్లిలో రెండు సంవత్సరాల క్రితం ఏడు వారాలు 50 మంది కూలీలు చెరువులో పనిచేస్తే ఇదివరకు కొంత మంది కూలీలకు ఇదివరకు వేతనాలు అందలేదన్నారు. అలాగే రాంసాగర్ లో సంవత్సరం కింద దండు అంజనేయులు, సత్యనారాయణ,ముత్యాలు సంవత్సరం క్రితం చెరువులో పనిచేసిన పైసలు రాలేదని అన్నారు. అలాగే కొత్తపల్లిలో కూడా సంవత్సరం కింద చేసిన డబ్బులు కూలీలకు అందలేదన్నారు. ప్రస్తుతం ఈ సంవత్సరంలో కొత్తపల్లిలో ఆరువారాల నుండి 40 నుండి 50 మంది కూలీలు చేస్తున్న వారికి డబ్బులు రాలేదన్నారు.



కూలీలతో మాట్లాడిన అనంతరం దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు రాయపోల్ ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లిన సమయానికి ఎంపీడీవో లేకపోవడంతో కార్యాలయంలో ఉండే టెక్నికల్ అసిస్టెంట్ తో కూలీలు చెప్పిన విధంగా అడిగితే సంవత్సరం రెండు సంవత్సరాల పెండింగ్ డబ్బులు ఏవి లేవని అధికారి చెప్పారని అన్నారు. కూలీలేము మాకు డబ్బులు రాలేదని కూలీలు ఆవేదన కార్యాలయంలో పెండింగ్ డబ్బులు ఏం లేవని చెప్తున్నా అధికారులు...చేసిన పైసలు రాక మళ్ళీ ఉపాధి హామీ పనికి రావాలంటే నిరాహారకు గురవుతున్న కూలీలు...రాయపోల్ ఎంపీడీవో కు డిమాండ్ గా విజ్ఞప్తిగా అడిగేది కూలీల తరఫున కూలీలు చెప్పిన విధంగా సంవత్సరం రెండు సంవత్సరాల డబ్బులు పెండింగ్లో ఉన్న డబ్బులు కూలీల ఖాతాలోని వెంటనే చెల్లించాలని కూలీల తరఫున డిమాండ్ చేశాడు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



కల్హేర్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కల్హేర్ మండల కేంద్రనికి చెందిన నక్క రాములు కుమారునీ వివాహం పిట్లం సాయి గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో జరగగా ఆ వివాహ వేడుకల్లో బుధవారం పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట జెడ్పిటిసి నరసింహారెడ్డి ఎంపీటీసీ అంజయ్య సాగర్ బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు

# కుమారుడి మృతిని తట్టుకోలేక కుప్పకూలిన తండ్రి

## మృతదేహానికి నివాళులు అర్పించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు



మేజర్ న్యూస్,నంగునూర్:- మండల పరిధి లోని ఘనపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ, బిఆర్ఎస్ మాజీ గ్రామ శాఖ పార్టీ అధ్యక్షులు కీ. శే.బండి వెంకటయ్య ఇటీవల హత్యకు గురై మృతి చెందడంతో వెంకటయ్య అకాల మరణాన్ని జీర్ణించుకోలేక రోదిస్తూ అతని తండ్రి బండి బాలమల్లు (90) బుధవారం రోజున కుప్పకూలాడు. గత 18 రోజుల క్రితం అదే గ్రామానికి చెందిన గ్రామ మాజీ సర్పంచ్ భర్త బత్తుల తిరుపతి బండి వెంకటయ్యను హత్య చేయించాడు. దీంతో వెంకటయ్య మృతి చెందినప్పటి నుండి అతని తండ్రి రోదిస్తూ, శోకసంద్రంలో మునిపోగా... బుధవారం రోజున మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు వెంకటయ్య కుటుంబాన్ని పరామర్శించేందుకు వచ్చే 15 నిమిషాల ముందు అతని కుమారుడిని అన్యాయంగా హత్య చేయించారని గట్టిగా రోదిస్తూ అక్కడే కుప్పకూలి మృతి చెందినట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా అదే సమయంలో అక్కడికి చేరుకున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు మృత దేహానికి నివాళ్లు అర్పించి, కుటుంబాన్ని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు జాప శ్రీకాంత్ రెడ్డి, ఎర్ల సోమిరెడ్డి, వేముల వెంకట్ రెడ్డి, కోల రమేష్ గౌడ్, అల్లూరి విజేందర్ రెడ్డి,లక్ష్మ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులుగా ఏర్రోల్ల దీపక్



మిరుదొడ్డి / సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు విశారదన్ మహారాజు ఆదేశాల మేరకు బుధవారం రోజున దుబ్బాక మండలంలో ప్రజాస్వామికంగా ఓటింగ్ పద్ధతిలో ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మణ్ మహరాజ్ జిల్లా అధ్యక్షులు రవిబాబు సంక్షములో ధర్మ సమాజ్ పార్టీ నూతన మండల కమిటీని ఎన్నిక చేయుడం జరిగింది. ఈ కమిటీ ఏర్పాటుకు సహకరించిన రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులకు నూతనంగా ఎన్నికైన మండల కమిటీ అధ్యక్షులు ఏర్రోల్ల దీపక్ మహారాజ్, ప్రధాన కార్యదర్శి ఎర్రోల్ల నవీన్, ఉపాధ్యక్షులు రవి , కోశాధికారి భూపాల్ , మీడియా కార్యదర్శి డి.రాజేష్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.మండల అధ్యక్షులు దీపక్ మాట్లాడుతూ మా మీద నమ్మకంతో బాధ్యతలు ఇచ్చిన రాష్ట్ర కార్యదర్శి సిద్దిపేట జిల్లా ఇంచార్జీ అన్నెల లక్ష్మణ్ జిల్లా అధ్యక్షులు కర్రోల్ల రవిబాబుకు ధన్యవాదాలు తెలుపుతూ ధర్మ సమాజ్ పార్టీ అధినాయకుల విశారదన్ మహరాజ్ ఆలోచన విధానంలో పూలే, అంబేద్కర్, కాన్షిరాం లు కోరుకొన్న స్వరాజ్య సాదన కొరకు ధర్మ సమాజ పార్టీని గుండె గుండెకు గడప గడపకి తీసుకు వెళ్తామని క్షేత్రస్థాయి నిర్మాణాన్ని చేసి రాబోయే అన్ని రకాల ఎన్నికలలో ధర్మ సమాజ్ పార్టీని పోటీలో ఉంటామని అన్నారు.

# ఎస్ హెచ్ జి గ్రూప్ రుణాలను ఈ నెల చివరి వరకు పూర్తి చేయాలి

## లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సత్యాజిత్




సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : యూనియన్ బ్యాంక్ అఫ్ ఇండియా, లీడ్ బ్యాంక్ 2023 సెప్టెంబర్ , డిసెంబర్ త్రైమాసికానికి సంబంధించి జే ఎం ఎల్ బి సి సమావేశాన్ని బుధవారం రోజున లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సత్యజిత్ ఆధ్వర్యంలో కలెక్టరేట్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశుసంవర్ధక మరియు మత్స్యపరిశ్రమ కింద కిసాన్ క్రెడిట్ కార్డులు బ్యాంకుల ద్వారా మంజూరు చేయబడతాయని అన్నారు. బ్రాంచ్ మేనేజర్లకు దరఖాస్తులు అందజేశారు. నాబార్డ్లో అగ్రికల్చర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ పథకం ఉంది - అర్హులైన లబ్ధిదారులందరికీ 6% వడ్డీ రేటుతో సెక్యూరిటీ లేకుండా రూ.2 కోట్ల రుణం లభిస్తుంది. ఎస్ హెచ్ జి గ్రూప్ రుణాల లక్ష్యాలను ఫిబ్రవరి 2024 నాటికి పూర్తి చేయాలని అన్ని బ్యాంకులు అదనపు లక్ష్యాన్ని పూర్తి చేయాలని మరియు పెండింగ్లో ఉన్న పి ఏం ఎఫ్ ఏం ఈ దరఖాస్తులను పూర్తి చేయాలని అభ్యర్థించారు. ఆర్ఎస్ఇటిఐ శిక్షణలు మరియు విక్షిత్ భారత్ సంకల్ప్ యాత్ర పనితీరు కింద బ్రాంచ్ మేనేజర్లు చేసిన ఉత్తమ కృషికి ఐ డి ఎం ప్రశంసించారు. ఈ సమావేశంలో అన్ని ప్రభుత్వ ప్రాయోజిత పథకాలు మరియు విశ్వకర్మ వివరాలను పంచుకున్నారు మరియు చర్చించారు. సమావేశంలో అర్ ఎస్ ఈ టి ఐ డైరెక్టర్, డి అర్ డి ఓ ,పి డి ,మెప్మ, డి వి హెచ్ ఓ ,డి ఎఫ్ ఓ సురేష్ చీఫ్ నిర్వాహకుడు , యుబిఐ ,ఈ సమావేశంలో అన్ని శాఖల మేనేజర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# పదవ తరగతిలో వందశాతం పలితాలు సాధించాలి

- విద్యార్థులు బాగా చదవండి భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది
- **మీ కోసం అన్ని సౌలత్ లు కల్పించా మీరు 10 జీపీఏ ను నాకు గిఫ్ట్ గా ఇవ్వాలి**
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు



సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్: పదవ తరగతి విద్యార్థినీలు బాగా చదవి వందశాతం పలితాలు సాధించాలని, మీ కోసం అన్ని సౌలత్ లు కల్పించానని, మీరు 100 శాతం ఫలితాలతో పాటు, అత్యదికంగా 10 జీపీఏ ను సాధించి తనకు గిఫ్ట్ గా ఇవ్వాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని గర్ల్స్ హై స్కూల్ లో కంప్యూటర్ ల్యాబ్ నీ ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఈ పాఠశాల వర్షం వస్తే పెచ్చులు ఉడుతాయని బంద్ చేసే వారని, నేడు కార్పొరేట్ స్కూల్ నీ తలదన్నేలా ఉందని అన్నారు. 50లక్షల సిఎస్ఆర్ నిధులతో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేసుకున్నామని, త్వరలోనే పాఠశాలకు కంప్యూటర్ ఇన్స్టక్టర్ ను ఏర్పాటు చేస్తామన్నారు. జిల్లాలో ఎక్కువ మంది ఆడపిల్లలు చదివే పాఠశాల ఇదని, సిద్దిపేట నియోజకవర్గం లో పదిలో ప్రథమ స్థానం లో నిలవాలన్నారు. అనంతరం తడ్కపల్లి గ్రామం లోని 15మంది మహిళలకు కుట్టు మిషన్స్ ను ఆయన పంపిణి చేసారు. అంతకు ముందు నంగునూరు మండలంలో పలువురు నాయకులను ఆయన పరామర్శించాడు.

### సిరి హాస్పిటల్ ప్రారంభించిన ఎమ్మెల్యే..

సిద్దిపేటలోని సిరి చిల్డ్రన్ హాస్పిటల్ ను బుధవారం మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా హాస్పటల్ లోని పలు విభాగాలను ప్రారంభించి నాణ్యమైన వైద్యాన్ని తక్కువ ధరలో పేదవాళ్లకు అందించాలని ఆస్పత్రి యాజమాన్యానికి సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ రోజా శర్మ, మున్సిపల్ చైర్మన్ మంజుల రాజనర్సు, స్థానిక కౌన్సిలర్ నాయకం లక్ష్మణ్, డాక్టర్ సాయిరాం, డాక్టర్ దీపక్ రెడ్డి, ఆస్పత్రి మేనేజ్మెంట్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.



# రాంసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయంపాలన దినోత్సవం




రాయపోల్, మేజర్ న్యూస్: విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదలతో చదివి ఉన్నత విద్యను అభ్యసించాలని విద్యార్థులు ఉన్నత స్థానాలకు వెళ్లి ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను సక్రమంగా విని 10వ తరగతి విద్యార్థులు పది పరీక్షల్లో 10/10 సాధించి పాఠశాలలను జిల్లాలో ముందంజలో ఉంచి 100% ఉత్తీర్ణత సాధించాలని రాంసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి అన్నారు. బుధవారం రాయపోల్ మండలంలోని రాంసాగర్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతిరోజు ఉపాధ్యాయులు నిర్వర్తించే బాధ్యతలను విద్యార్థులు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులుగా బోధించడం వలన వారిలో క్రమశిక్షణ, సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు పెంపొందించబడతాయని చెప్పారు. ఉత్తమంగా బోధించిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బహుమతులు అందించడం జరిగింది. స్వయం పరిపాలన దినోత్సవం కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారగా ఈ కార్యక్రమంలో డీఈఓ గా అనుష, ప్రధానోపాధ్యాయులుగా పి అఖిల ఎంఈఓ గా బి అనూష, డిప్యూటీ డీఈవోగా పి శ్రావణి, ఎంఎన్ఓ గా కే అనుష సీఈవో గా వచ్చే కావ్య, ఎస్ ఓ అర్చన, ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తించారు. ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ రాంసాగర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యాయులు వై గోవర్ధన్, రాజ్ కుమార్, నరేందర్ రెడ్డి, కిషన్, సావిత్రి, సవిత ఈశ్వర్, పిటి అనిఫ్, సిఆర్పి స్వామి ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ జననేంద్రియ వ్యాధులపై అవగాహన అవసరం

**- అపోలో హాస్పిటల్స్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీతారెడ్డి - ఎండోమెట్రియోసిస్‌పై అవగాహన**





హైదరాబాద్, మేజర్ న్యూస్; స్త్రీ జననేంద్రియ వ్యాధులపై మహిళలు అవగాహన కలిగి ఉండాలని అపోలో హాస్పిటల్స్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీతారెడ్డి తెలిపారు. ఎండోమెట్రియోసిస్ అవేర్‌నెస్ నెలలో భాగంగా డాక్టర్ రూమ్ సిన్హాతో కలిసి పెయిర్ అకాడమీ అపోలో హాస్పిటల్స్ జూబ్లీహిల్స్ ఓపెన్ ఎయిర్ యాంఫీ థియేటర్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎండోమెట్రియోసిస్ అనేది ప్రపంచవ్యాప్తంగా ఉన్న మిలియన్ల మంది మహిళలను ప్రభావితం చేసే ఒక ఆరోగ్య పరిస్థితి అన్నారు. మహిళల ఆరోగ్య సంరక్షణ విషయంలో సహాయపడేందుకు ఎండోమార్చ్, ఎండోమెట్రియోసిస్ సొసైటీ ఆఫ్ ఇండియా, పెయిర్ తో భాగస్వామ్యం కలిగి ఉన్నందుకు సంతోషిస్తున్నామని తెలిపారు. మహిళలు ఆరోగ్య సమస్యలపై ఓపెన్ గా మాట్లాడేందుకు ఇవి ఎంతగానో ప్రోత్సహిస్తాయని చెప్పారు. ఎండోమెట్రియోసిస్ అనేది ఒక సాధారణ, దీర్ఘకాలిక, స్త్రీ జననేంద్రియ స్థితి అన్నారు. ఎండోమెట్రియోసిస్ తో ప్రపంచంలో 247 మిలియన్లు, భారతదేశంలో 42 మిలియన్ల మంది ప్రభావితం అవుతున్నారని తెలిపారు. ఇది గర్భాశయం లైనింగ్ లాంటి కణజాలం గర్భాశయం వెలుపల పెరిగే పరిస్థితి అన్నారు. ఎండోమెట్రియోసిస్ ఉన్న స్త్రీలు దీర్ఘకాలిక కటి నొప్పి, అలసట, నిరాశ, వంధ్యత్వానికి గురవుతారన్నారు. రోగ నిర్ధారణ 6 నుంచి 10 ఏళ్లు ఆలస్యం అవుతుందన్నారు. ఇది మహిళల జీవన నాణ్యతను గణనీయంగా తగ్గిస్తుందని తెలిపారు. ఏడేళ్లుగా సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ రూమా సిన్హా నేతృత్వంలో అపోలో హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఎండోమెట్రియోసిస్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు.

ఈ సందర్భంగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ డాక్టర్ దివ్య దేవరాజన్ మాట్లాడుతూ సమాజంలో 50 శాతం మంది మహిళలు ఉన్నారన్నారు. సమాజంతో పాటు కుటుంబాలు ఆరోగ్యంగా ఉండాలంటే మహిళల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఎండోమెట్రియోసిస్ తో సంబంధం ఉన్న నొప్పి, వంధ్యత్వం వంటి సమస్యలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ఎండోమెట్రియోసిస్ అపోహలను తొలగించడంలో సహాయపడుతుందని తెలిపారు.

ఈ సందర్భంగా అపోలో హాస్పిటల్స్ ఎంటర్‌ప్రైజెస్ సీఎస్ఆర్ వైస్ చైర్‌పర్సన్ ఉపాసన కామినేని మాట్లాడుతూ మహిళలు ఎక్కువగా మాట్లాడాలన్నారు. తమ భావాలను వ్యక్తం చేయడానికి ముందుకు రావాలన్నారు. మన జీవితాల ద్వారా ఎదుటి వారి మనస్తత్వంలో మార్పు తీసుకురాగలమన్నారు. మహిళలు తగిన సంరక్షణ సకాలంలో అందుకోవడంలో సహాయపడగలమని తెలిపారు.

ఈ సందర్భంగా సీనియర్ గైనకాలజిస్ట్, రోబోటిక్ సర్జన్, ఎండోమెట్రియోసిస్ స్పెషలిస్ట్ అపోలో హాస్పిటల్స్ హైదరాబాద్ డాక్టర్ రూమా సిన్హా మాట్లాడుతూ మహిళలు సున్నితమైన సమస్యలపై చర్చించేందుకు ముందుకు రావడానికి ఇవి సహకరిస్తాయన్నారు. ఇది ముందస్తు రోగ నిర్ధారణ చేయడానికి అవకాశం ఇస్తుందన్నారు. ఎండోమెట్రియోసిస్ చికిత్సకు వైద్యం, శస్త్ర చికిత్సల కృాఎషి అవసరమన్నారు. ఈ దీర్ఘకాలిక వైకల్యంతో ఉన్న మహిళలు తమ జీవితంలో క్రూయిజ్ చేయడంలో డైటీషియన్లు, ఫిజియోథెరపీ యోగా, మనస్తత్వవేత్తలు అందించే సహాయం మరచిపోకూడదని అన్నారు. శస్త్రచికిత్స చేయమని సలహా ఇస్తే దయచేసి ఎందుకు? అని అడగండన్నారు.

# ఒక పెద్ద గ్లోబల్ కంపెనీ క్రిస్ప్ హాంగ్-కాంగ్ లిమిటెడ్, నుంచి 1,500 మిలియన్ భారీ ఎగుమతి ఆర్డర్ పొందిన గ్రేడియంట్



హైదరాబాద్, మేజర్ న్యూస్; తమ గ్లోబల్ కార్యకలాపాల కోసం హాంకాంగ్‌లో ప్రధాన కార్యాలయాన్ని కలిగి ఉన్న అంతర్జాతీయ సంస్థ క్రిస్ప్ హాంగ్-కాంగ్ లిమిటెడ్, హాంగ్-కాంగ్ నుండి కంప్యూటర్ హార్డ్వేర్ ఎగుమతి ఆర్డర్‌తో ప్రీ-లోడ్ చేసిన సాఫ్ట్‌వేర్ సరఫరా కోసం భారీ ఆర్డర్‌ను గ్రేడియంట్ పొందింది.

మునుపు గ్రేడియంట్ ఏప్రిల్ 2023లో తమ యుఎస్ కార్యకలాపాల కోసం ఉక్రెయిన్‌లో ప్రధాన కార్యాలయం కలిగిన అంతర్జాతీయ జాయింట్ స్టాక్ కంపెనీ విసికామ్ నుండి జూన్ 2023లో వారి గ్లోబల్ కార్యకలాపాల కోసం వైయువి ఇంటర్నేషనల్ లిమిటెడ్, హాంగ్-కాంగ్ నుంచి జిఐఎస్ ప్రాజెక్ట్‌లను పొందింది. ప్రస్తుతం జీఐఎస్ ప్రాజెక్ట్‌లు దాని చెన్నై సౌకర్యం నుండి అమలు చేయబడుతున్నాయి.

ఈ ప్రయత్నాలు ఐటి , ఐటి -హార్డ్వేర్ ఐటీఈఎస్ వ్యాపారంలో గ్రేడియంట్ యొక్క ఐటి డివిజన్ విస్తరణ మరియు వైవిధ్యీకరణ ప్రణాళికలో భాగంగా ఉన్నాయి. ఇప్పటికే నమూనాలు ఆమోదించబడ్డాయి మరియు మొదటి బ్యాచ్ ఎగుమతులు ఫిబ్రవరి 2024లో పూర్తయ్యే అవకాశం ఉంది.

కంపెనీ తన విస్తరణ కార్యక్రమం కోసం గౌరా ఫౌంటెన్‌హెడ్, హై-టెక్ సిటీ, మాదాపూర్, హైదరాబాద్‌లో సరికొత్త కార్పొరేట్ కార్యాలయాన్ని కొనుగోలు చేసింది, ఇది ఏప్రిల్ 2024 నాటికి పూర్తిగా పని చేస్తుంది.

# లెగసీ ప్లస్‌ను అందుబాటులోకి తీసుకు వచ్చిన ఎడెల్విస్ టోకియో లైఫ్

**ఇద్దరి కోసం లైఫ్ కవర్, ఒక ఉత్పత్తిలో ప్యాక్ చేయబడిన 3తరాల ఆదాయం**

Edelweiss Tokio life
zindagi unlimited

హైదరాబాద్, మేజర్ న్యూస్: సమగ్ర కుటుంబ ప్రతిపాదన కోసం వినియోగదారుని అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని, ఎడెల్విస్ టోకియో లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లెగసీ ప్లస్ను అందుబాటులోకి తీసుకు వచ్చింది. ఇది ఒకే ఉత్పత్తి ద్వారా ఇద్దరి (2)కి లైఫ్ కవర్, 3తరాల ఆదాయాన్ని అందించే వినూత్నమైన ప్రొడక్ట్. చైల్డ్ ఫైనాన్షియల్ ప్లానింగ్, లెగసీ ప్లానింగ్, అది కొనసాగే వ్యవధిలో ఏవైనా అత్యవసర అవసరాలతో సహా, వినియోగదారుని వివిధ అవసరాల కోసం ఈ ప్రొడక్ట్ సమర్థవంత మైన పరిష్కారాలను అందిస్తుంది. ఫ్లెక్సిబిలిటీ, లిక్విడిటీని అందించాలనే ఉద్దేశ్యంతో, దీనిలో అక్రూవల్ ఆఫ్ సర్వైవల్ బెనిఫిట్ ఫీచర్ ముందస్తు ఆదాయం ఉంటాయి. కొత్త ప్రొడక్ట్ గురించి ఎడెల్విస్ టోకియో లైఫ్ ఇన్సూరెన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుభ్రజిత్ ముఖోపాధ్యాయ మాట్లాడుతూ ..ఒక సగటు వ్యక్తికి సాధారణంగా 3-4 ప్రాథమిక ఆందోళనలు ఉంటాయి. పిల్లల భవిష్యత్తు, పదవీ విరమణ,వారసత్వంతో పాటు ఏదైనా ఊహించని ఆకస్మిక పరిస్థితులు మొదలైనవి, ప్రతి ఒక్కరూ సరళమైన,సౌకర్యవంతమైన ఆర్థిక వ్యవస్థను కోరుకుంటారు. ఈ అన్ని అవసరాలకు వియోగదా రునికి లెగసీ ప్లస్ ద్వారా పరిష్కారం అందించే లక్ష్యాన్ని మేము కలిగి ఉన్నాం. ఇందులో వారు పలు ఆకాంక్షలను సమర్థవంతంగా నెరవేర్చుకునే పరిష్కారాలను కనుగొంటారు వారి ఆర్థిక అవసరాలు ఒకే ప్రొడక్ట్ ద్వారా చూసుకునే మొత్తం కుటుంబానికి మనశ్శాంతిని అందించగలరని వివరించారు. లెగసీ ప్లస్ దాని ఐచ్ఛిక ఫీచర్ అక్రూవల్ ఆఫ్ సర్వైవల్ బెనిఫిట్ ద్వారా మొత్తం కుటుంబ యూనిట్కు పర్సనలైజేషన్ను విస్తరింపజేస్తుంది. ఇందులో పాలసీదారు తన అవసరాలకు అనుగుణంగా ఆదాయాన్ని ఉపసంహరించు కోవచ్చు సేకరించవచ్చు. పాలసీదారు లేదా కుటుంబం ఆర్థిక అవసరాలకు అనుగుణంగా సేకరించబడిన కార్పస్ పాక్షిక ఉపసంహరణను కూడా ఉత్పత్తి అనుమతిస్తుంది.

ప్రొడక్ట్ దాని ప్రారంభ ఆదాయం ఎంపిక ద్వారా లిక్విడిటీని కలిగి ఉంటుంది. ఇది పాలసీ మొదటి సంవత్సరం చివరి నుంచి పాలసీదారుకు ఆదాయాన్ని అందిస్తుంది. ప్రొడక్ట్ 100 ఏళ్ల వయస్సు వరకు ఆదాయ ప్రయోజనం ద్వారా దాని నిజమైన అర్థంలో వారసత్వాన్ని కలిగి ఉంది. ప్రాథమిక లేదా ద్వితీయ జీవిత బీమా చేసిన వ్యక్తి మరణించిన సందర్భంలో కూడా, పాలసీ వ్యవధి ముగిసే వరకు ప్లాన్ ఆదాయాన్ని అందిస్తుంది. ఈ ప్లాన్ ఆదాయ చెల్లింపు నుంచి కుటుంబంలోని కనీసం 3తరాలు ప్రయోజనం పొందవచ్చని ఇది హామీ ఇస్తుంది. వినూత్నమైన, సంబంధిత ప్రొడక్ట్ లను మార్కెట్కి తీసుకువచ్చిన చరిత్రను మేము కలిగి ఉన్నాం.ఇవి వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా ఉన్నాయి.వరుసగా గత 10 ఏళ్లుగా బోనస్ చెల్లింపుల మా స్థిరమైన రికార్డులో ప్రతిబింబించే విధంగా, ఈ ప్రొడక్ట్కు బలమైన పెట్టుబడి నైపుణ్యం మద్దతునిస్తుందని ముఖోపాధ్యాయ జోడించారు.లెగసీ ప్లస్ 2 బేస్ ప్లాన్ ఎంపికలను అందిస్తుంది: జీవితకాల ఆదాయ ఎంపిక: 100 ఏళ్ల వయస్సు వరకు ఆదాయం, వార్షిక నగదు బోనస్ (ప్రకటిస్తే) మరియు మనుగడ/మరణ ప్రయోజనం. కుటుంబ సురక్షిత ఎంపిక: ప్రాథమిక జీవిత బీమాతో కూడిన ఉమ్మడి జీవిత కవరేజీ పెద్దలు, ద్వితీయ పిల్లలు, 2 డెత్ బెనిఫిట్స్, 100 ఏళ్ల వయస్సు వరకు ఆదాయం, వార్షిక నగదు బోనస్ (ప్రకటిస్తే). ప్రాథమిక బీమా చేసిన వ్యక్తి మరణించిన సందర్భంలో,ప్రీమియం మినహాయించబడుతుంది .పాలసీ అమలులో ఉంటుంది ప్రాథమిక బీమా చేసిన వ్యక్తి 100 ఏళ్ల వయస్సు వరకు ఆదాయం కొనసాగుతుంది. అక్రూవల్ ఆఫ్ సర్వైవల్ బెనిఫిట్ వంటి ఐచ్ఛిక ఫీచర్లు, ప్రీమియం మినహాయింపు, చెల్లింపుదారు మినహాయింపు ప్రయోజనం మరిన్ని వంటి అదనపు రైడర్లను జోడించడం ద్వారా ప్లాన్ను మెరుగుపరచవచ్చు.

# మాస్టర్ శశిధర్‌కు సత్కారం...



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : మాస్టర్ శశిధర్ బాల చిత్రకారుడు. అశోక్‌నగర్ సాంస్కృతిక కేంద్రంలో చిత్రకళాప్రదర్శన నిర్వహించాడు. శశిధర్ వేసిన చిత్రాలు సందర్శకులను ఆక ట్టుకున్నాయి. బి.రామ్మూర్తి,డా.గోపరాజు,డా.ఈటెల సమ్మన్న, డా.ముదునూరి,కళారత్న బ్నింలు శశిధర్‌ను అభినందించారు. మల్లిక, శశిధర్,లక్ష్మిల సంగీత విభావరి ఆధ్యాత్మిక పరిమళాలు చిందింది.శ్రద్ధ మల్టీ కేంద్ర్ బోయినపల్లి ఆధ్వర్యంలో శశిధర్ చిత్రకారునిగా రూపొందాడు. డ్రాయింగ్.పెయింటింగ్,పెన్సిల్ ఆర్ట్,ట్యూషన్స్‌హోం ట్యూషన్స్, క్రాఫ్ట్, క్లేమౌల్డింగ్,శాస్త్రీయసంగీతం, లలితసంగీతం,వివిధ వాయిద్యాల్లో నైపుణ్యం.. ఇలాంటిశిక్షణ ఉంటుందని శ్రద్ధ నిర్వాహకులు తెలిపారు.సీనియర్ జర్నలిస్టు జయసూర్య పుస్తకావిష్కరణ సభలో శశిధర్‌ను సత్కరించారు.

# 'సాహిత్యంలో మనకు నోబెల్ బహుమతి రావాలి'

**మహారాష్ట్ర పూర్వ గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్ రావు ఆకాంక్ష!**

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : అక్షరయాన్(అయినంపూడి శ్రీలక్ష్మి) - తెలుగు మహిళా రచయిత్రుల సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని టూరిజంప్లాజాలో నిర్వహించారు.మహారాష్ట్ర పూర్వ గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్‌రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ప్రజాకవి అందెశ్రీ కి పంపకవిపురస్కారాన్నిప్రదానం చేసారు. డా.వంశీరామరాజు, సుధామ,బైసదేవదాసు,డా.బండసరోజన,డా.చెన్నమనేని పద్మజ-తెలుగు భాషాభిమానులకు ఆత్మీయసత్కార ం జరిగింది.మనకు సాహిత్యంలో నోబెల్ ప్రైజ్ రావాలనే ఆకాంక్షను విద్యాసాగర్‌రావు ఆకాంక్షించారు.స్వేచ్ఛకు భంగం కలిగించే శక్తులను వ్యతిరేకించాలని అన్నారు.ఆత్మాభిమానం వదులుకొని ఎవరికీ కృతజ్ఞతలు తెలపాల్సిన అవసరం లేదన్నారు.మాతృభాషలో విద్యాబోధన జరగాలని ఆయన కోరారు.బహుభాషాకోవిదుడు పీవీని ఆయన ప్రశంసించారు.ప్రజలకు ఉపయోగకరమైన వ్యాసాలు పత్రికలో రావడం లేదని అన్నారు. మాతృభాషా దినోత్సవ ప్రాముఖ్యతపై అక్షరయాన్ ప్రత్యేకంగా వ్యాసాలు రాయాలని కోరారు.'నాఊరు తెలంగాణ నా పేరు తెలంగాణ నా పాట తెలంగాణ' అని అందెశ్రీ అన్నారు.తెలంగాణ ఏ ఒక్కడిదో కాదని 5 లేదా 10యేళ్ళు పరిపాలించవచ్చు కానీ కలకాలం ఈ నేతలను పాలించలేరని కవి అందెశ్రీ అన్నారు.నిజాంను ఎదురించిన నేల,పోతన ధిక్కార కవి పుట్టిన నేల తెలంగాణ అని ఆయన అన్నారు.అమ్మబొట్టును ప్రతీకాత్మకంగా భిన్నత్వంలో ఏకత్వంగా ఉన్న భారత మాత కు విఘాతం కలిగించే శక్తులు ఉన్నాయని యుద్ధకాలాల ప్రమాదాన్ని కవితాత్మకంగా వివరించారు అందెశ్రీ.నేను -అనే అహంకారం మనిషి దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేసారు.పుట్టుకతో వచ్చినబొట్టును భర్త చనిపోగానే తుడిచే సే ఆచారం దుర్మార్గమని ఆయన అభిప్రాయపడ్డారు.రచయిత్రులు రాసిన 21పుస్తకాలను ఈ కార్యక్రమంలో ఆవిష్కరించారు.

# 'అస్థిత్వం' అవార్డులు ప్రదానం - బెస్ట్ జర్నలిస్టు 'నేలంటి మధు'

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : జి.కళార్చన(సీనియర్ సివిల్ జడ్జ్),డా.మామిడి హరిక్రిష్ణ(సాంస్కృతికశాఖ),జి.క్రిష్ణవేణి(విజిలెన్స్) అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమం రవీంద్రభారతిలో జరిగింది. వి.నాగరాజు(గీత రచయిత),ఎస్వీ మల్లిక్ తేజ(సంగీతం),నేలంటి మధు(బెస్ట్ జర్నలిస్టు),వీకేఎస్ శరణ్య వెల్ఫేర్ సొసైటీ (ఎన్జీవో).కావడి ఎల్లయ్య సామాజికసేవ-పురస్కారాలను ప్రదానం చేసారు.స్పెషల్ క్యాటగిరిలో డా.సుధాకర్ భట్,కొండామోహన్,మధులిక చౌదరి,మెట్టుసాయిసంపత్,ప్రణవాదిత్య.సి.రాంబాబులకు అవార్డులను ప్రదానం చేసారు.ఫిల్మ్‌క్యాటగిరిలో బలగం టీంకు,స్పందన ఆర్ఫన్స్ షార్ట్‌ఫిల్మ్‌కు,నా ఆడపల్లి షార్ట్ ఫిల్మ్‌కు పురస్కారాలు దక్కాయి. అస్థిత్వం ఎన్జీవో ఈ కార్యక్రమాన్నినిర్వహించింది.

# సంస్కృత భాష భారతీయ సంస్కృతికి ప్రతిబింబంగా నిలిచింది



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలంగాణ సారస్వత పరిషత్ బుధవారం ప్రముఖ సంస్కృత పండితుడు, సంస్కృత అకాడమీ సంచాలకులు ,ఆచార్య కాశోజ్జుల నీలకంఠంకు విద్యాలంకారం ముదిగంటి గోపాల్ రెడ్డి పురస్కారం ప్రదానం చేసింది. పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, ప్రాచీన రాతపత్రుల గ్రంథాలయం పూర్వసంచాలకులు ఆచార్య శ్రీపాద సుబ్రహ్మణ్యం గోపాల్ రెడ్డి సతీమణి ప్రముఖ రచయిత్ర డాక్టర్ ముదిగంటి సుజాత రెడ్డి ల చేతుల మీదుగా వారికి రూ. 25 వేల నగదు ,జ్ఞాపిక ,శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా నీలకంఠం మాట్లాడుతూ.. ప్రాచీన కాలము నుండి సంస్కృత భాష మన సంస్కృతికి ప్రతిబింబంగా నిలిచిందని అన్నారు. ఆధునిక కాలంలో సంస్కృత భాషా ప్రాధాన్యంపై ప్రత్యేక ప్రసంగం చేస్తూ.. సంస్కృతాన్ని అధ్యయనం చేస్తే పలు శాస్త్రాలలో అవగాహన ఏర్పడుతుందన్నారు అందుకే కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానంలో సంస్కృతానికి విశేష ప్రాధాన్యం ఇచ్చిందని తెలిపారు. పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె చెన్నయ్య స్వాగతోపన్యాసం చేయగా, అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్ష ఉపన్యాసం చేస్తూ.. సంస్కృతానికి మన దేశం పుట్టినిల్లు అయినా మనకంటే విదేశీయులే ఎక్కువగా సంస్కృతాన్ని అధ్యయనం చేస్తున్నారని తెలిపారు ఇతర భాషలతో పాటు సంస్కృతాన్ని ఎక్కువగా చేర్చుకున్నది తెలుగు భాషే అన్నారు. గ్రామీణ ప్రాంతంలో జన్మించిన ముదిగంటి గోపాలరెడ్డి సంస్కృత భాషా సాహిత్యాలలో ప్రపంచ ప్రసిద్ధుడైన పండితులుగా పేరుపొందారని శివారెడ్డి కొనియాడారు.

# ఘనంగా కొనసాగుతున్న శ్రీశ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ ప్రతిష్ఠాపన ఉత్సవాలు

గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి గుల్మోహర్ పార్క్ నేతాజీ నగర్ కాలనీలో శ్రీ శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయం ప్రతిష్టాపన మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఆలయ కమిటీ అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా దేవాలయ ప్రతిష్టాపన మహోత్సవాలు కొనసాగుతున్నాయి. సోమవారం ప్రారంభమైన దేవాలయ ప్రతిష్టాపన మహోత్సవాలు మంగళ, బుధవారాలలో వేద పండితుల చేత మంత్రోచ్ఛరణల మధ్య పూజా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర, ప్రధాన కార్యదర్శి ఆశనోళ్ల వెంకటేష్ గౌడ్, కోశాధికారి రామేశ్వరం రెడ్డి, ఉపాధ్యక్షులు మల్లేశం ముదిరాజ్, సంయుక్త కార్యదర్శి మహేష్ కురుమ, కార్యవర్గ సభ్యులు సంతోష్ కురుమ, రమేష్ బాబు కాలనీవాసులు, పుర ప్రముఖులు పెద్ద సంఖ్యలు హాజరయ్యారు.నేడు ప్రతిష్టాపన

నేతాజీ నగర్ లో కొలువు తీరుతున్న శ్రీ శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆంజనేయస్వామి, వినాయక స్వామి, ధ్వజస్తంభంతో పాటు కాలనీలో నాభిశిల (బొడ్రాయి) ప్రతిష్టాపన కార్యక్రమాలు గురువారం జరగనున్నాయి. తోగుట పీఠాధిపతి శ్రీశ్రీ మాధవానంద సరస్వతీ స్వామి చేత ఈ ప్రతిష్ట మహోత్సవాలు కొనసాగనున్నాయి. ఈ కార్యక్రమానికి స్థానిక ఎంపీ రంజిత్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు అరికపూడి గాంధీ, స్థానిక కార్పొరేటర్



గంగాధర్ రెడ్డి, పలు రాజకీయ పార్టీల నాయకులు, ముఖ్య నాయకులు, సంఘ సేవకులు, ప్రజాసంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరు కానున్నారని ఆయన తెలిపారు. ఈ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి హిందూ బంధువులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర పిలుపునిచ్చారు.

# ప్రధాన ప్రాజెక్టులను ప్రారంభించిన కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్



సోమాజిగూడ/మేజర్ న్యూస్:సర్బానంద సోనోవాల్ దిబ్రూగఢ్ సమీపంలోని బోగిబీల్ వద్ద ప్యాసింజర్-కమ్-కార్గో టెర్మినల్‌ను, త్రిపురలోని సోనామురాలో అంతర్గత జల రవాణా టెర్మినల్‌ను మరియు అస్సాంలోని కరీంగంజ్ బదర్‌పూర్‌లో అప్‌గ్రేడ్ టెర్మినల్‌లను ప్రారంభించిన సర్బానంద సోనోవాల్ ధుబ్రిలో కస్టమ్ ఇమ్మిగ్రేషన్ కార్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

జోగిఘోపా టెర్మినల్ వద్ద విస్తరణ, బ్రహ్మపుత్ర ఎన్. డబ్ల్యు 2 ఎలక్ట్రిక్ విస్తరణపై 6 టూరిస్ట్ జెట్టీలను ఏర్పాటు చేస్తున్నట్లు సర్బానంద సోనోవాల్ ప్రకటించారు.

గౌహతిలో హైబ్రిడ్ కాటమరాన్

ఎన్.డబ్ల్యు2 మరియు ఎన్. డబ్ల్యు టి6 కోసం 19 ప్రయాణీకుల నౌకలు అందించబడతాయి, ఈశాన్య ప్రాంతంలో డ్రెడ్జింగ్ కార్యకలాపాలను ప్రారంభించడానికి ఛ25 కోట్ల వ్యయంతో ఎన్. డాబ్ల్యు -2లో 2 పాంటూన్ టెర్మినల్స్ డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సర్బానంద సోనోవాల్ మోదీ కి గ్యారెంటీ ఈశాన్య జలమార్గాలను వీక్షిత్ వైపుకు పంపుతోందనీ భరత్ సర్బానంద సోనోవాల్ అన్నారు.

కేంద్ర నౌకాశ్రయాల షిప్పింగ్ జలమార్గాల ఇసుక దాయుష్ మంత్రి. నార్త్ ఈస్ట్ రీజియన్ కోసం 2308 కోట్ల విలువైన ప్రాజెక్టులను జలమార్గాల అభివృద్ధికి సర్బానంద సోనోవాల్ ఈరోజు ఇక్కడ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ఏకకాలంలో దిబ్రూగఢ్‌లోని బూయిబీల్, కరీంగానిలోని బదర్‌పూర్ మరియు ధుబ్రిలోని ఐ. డబ్ల్యూ పోర్టితో పాటు త్రోరాలోని సోనామురాలో జరిగింది.

బూబ్బీలో ప్యాసింజర్-కమ్-కార్గో టెర్మినల్‌ను ప్రారంభించిన సర్బానంద సోనోవాల్! దిబ్రూగఢ్ సమీపంలో, త్రిపురలోని సోనామురా వద్ద అంతర్గత జల రవాణా టెర్మినల్ మరియు అస్సాంలోని కనింగంజ్ బదర్‌పూర్‌లో ఈరోజు అప్‌గ్రేడ్ టెర్మినల్స్. ఈ టెర్మినల్ ఈ ప్రాంతంలో కార్గో మరియు ప్రయాణీకుల కదలికల కోసం ఐ.డబ్ల్యూటి నీ పునరుద్ధరించడంలో కీలక పాత్ర పోషిస్తుంది, వాణిజ్యం వాణిజ్యం వృద్ధికి మార్గం సుగమం చేస్తుంది.

పోర్ట్సు షిప్పింగ్ వాటర్ వేస్ మినిస్టర్ ధుబ్రిలో కస్టమ్ ఇమ్మిగ్రేషన్ ఆఫీస్ నిర్మాణానికి అలాగే జోగిఘప టెర్మినల్ కోసం కాంపౌండ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కొత్తగా ప్రారంభించిన బోగీబీల్ టెర్మినల్ దాదాపు 750 కోట్ల పెట్టుబడితో నిర్మిస్తున్నారు.

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శర్బానంద సోనోవాల్ మాట్లాడుతూ.. 'ప్రధాని నరేంద్ర మోదీ డైనమిక్ నాయకత్వంలో ఈరోజు ఇక్కడ ప్రారంభించిన భారీ ప్రాజెక్టులతో మన సుసంపన్నమైన, సంక్లిష్టమైన జలమార్గాలు అభివృద్ధి చెందుతున్నాయని, ఉత్తరాది జలమార్గాలకు శక్తినిచ్చేందుకు మోదీ హామీ ఇస్తున్నారని అన్నారు. తూర్పు వికిసిట్ భారత్ వైపు బోగ్‌బీల్ వద్ద ఉన్న టెర్మినల్స్ ఈ ప్రాంతానికి ఆర్థికాభివృద్ధికి ఉత్ప్రేరకంగా పనిచేస్తాయి, ఎగువ అస్సాం మరియు అరుణాచల్ ప్రదేశ్‌లకు వాణిజ్య అవకాశాలను మరింత విస్తరింపజేస్తాయి.తౌరాలోని సోనమ్మురా టెర్మినల్ భారతదేశం మరియు బంగ్లాదేశ్ మధ్య సరిహద్దుల మధ్య వాణిజ్యాన్ని మరింతగా పెంచుతుంది. కరీంగంజ్ మరియు బదర్‌పూర్ టెర్మినల్స్ వాణిజ్య అవకాశాలను కూడా శక్తివంతం చేస్తాయి.విక్షిత్ భారత్‌గా మారే దిశగా భారతదేశం వృద్ధికి పవర్‌హౌస్‌గా వ్యవహరిస్తూ ఈశాన్య దిశగా నరేంద్ర మోదీ జీ దృష్టిని సాకారం చేసేందుకు ఈ ప్రాజెక్టులు చాలా దూరం వెళ్తాయి.

7.5 కోట్ల పెట్టుబడితో ధుబ్రిలో కస్టమ్స్ ఇన్నియోరేషన్ ఆఫీస్ నిర్మాణానికి చియోన్ మంత్రి సెర్బానంద సోనోవాల్ శంకుస్థాపన చేశారు. సరిహద్దు గోడ నిర్మాణం గోల్‌పారాలోని జోగిఘోప్ టెర్మినల్‌లో ప్రారంభమవుతుంది, అస్సాం 6 టూరిస్ట్ జెట్‌లు జోగిఘోప్స్‌లో ఎన్. బిశ్వనాథ్‌ఘాట్, నీమాటి, సదివా బిందకోటలో కూడా నిర్మించబడతాయి. వీటిలో ఇప్పటికే మూడు అందించామని, మిగిలిన మూడింటిని త్వరలో అందిస్తామన్నారు. ఈ ప్రాజెక్ట్ ఎన్.డబుల్యు-2లో ఇప్పటికే ఉన్న మౌలిక సదుపాయాలను అప్‌గ్రేడ్ చేయడానికి మరియు కార్గో ప్యాసింజర్ రవాణా రివర్‌లైన్ టూరిజం కోసం భారీ సామర్థ్యాన్ని గుర్తించడానికి ప్రవేశపెట్టబడింది.

# అమెజాన్ పే బ్యాలెన్స్ డిజిటల్ వాలెట్




హైదరాబాద్ మేజర్ న్యూస్ : అమేజాన్ పే బ్యాలెన్స్ ద్వారా ప్రతిరోజూ చెల్లింపులు చేసి పేమెంట్ యాప్స్ మధ్య మారడం, వివిధ చెల్లింపు పద్ధతులను వినియోగించడం, చెల్లింపు వివరాలు నమోదు చేయడం, ప్రతి లావాదేవీ కోసం ఓటీపీలు మరియు మరియు చెక్ అవుట్ గేట్ వేస్ సమయం ముగియడానికి ముందు లావాదేవీలు పూర్తి చేయడానికి హడావిడిపడటం వంటి ఆందోళనలకు ఇక వీడ్కోలు చెప్పవచ్చు. అన్ని చెల్లింపుల అవసరాలకు, అంటే ఆహారం కోసం ఆర్డర్ చేస్తున్నా, ఆన్ లైన్ షాపింగ్ చేస్తున్నా, క్యాబ్స్ బుక్ చేస్తున్నా లేదా యుటిలిటి బిల్స్ చెల్లిస్తున్నా అమేజాన్ పే బ్యాలెన్స్ ఏకైక పరిష్కారంగా నిలుస్తుంది. ఒకసారి లోడ్ చేసుకోని రోజూవారీ చెల్లింపు అవసరాలు కోసం వాడవచ్చు. ఇక అకౌంట్ స్టేట్మెంట్ లో బహుళ ఎంట్రీస్ ఉండవు మరియు వేగవంతంగా, 1-క్లిక్ చెల్లింపులు. వేగవంతమైన, సురక్షితమైన మరియు నమ్మకమైన బహుమానపూర్వకమైన చెల్లింపు నిరంతరంగా చేసుకోవచ్చు.అంతే కాదు, అమేజాన్ పే వాలెట్ వాడి, వేగవంతమైన చెల్లింపుల సౌకర్యంతో ఉత్తేజభరితమైన బహుమానాలు, క్యాష్ బ్యాక్ పొందవచ్చు.ఊబర్ అమేజాన్ ప్రైమ్ ఎక్స్ క్లూజివ్ ద్వార ప్రతి రైడ్ పై 5% బ్యాక్, మార్చి 10 వరకు జొమేటో గోల్డ్ కార్నివాల్ (ప్రతి జొమాటో గోల్డ్ కస్టమర్ కు 1వ ఆర్డర్ ఆఫ్ పై వర్తిస్తుంది - ఫుడ్ ఆర్డర్స్ పై కనీసం రూ.300 పై ఫ్లాట్ రూ.40 బ్యాక్, మరియు డైనింగ్ పై కనీసం రూ.1500 పై ఫ్లాట్ రూ. 150 బ్యాక్. ఇంకా, అమేజాన్ పే బ్యాలెన్స్ ద్వారా చెల్లించడాన్ని ఎంచుకున్నప్పుడు కస్టమర్స్ వేగవంతమైన స్కాన్ చెల్లింపును, 1-క్లిక్ బిల్లు చెల్లింపులు, రీఛార్జ్‌లు మరియు ఇంకా ఎన్నో వాటిని పొందవచ్చు.రద్దు లేదా రిటర్ను చేసిన సందర్భంలో రిఫండ్స్ త్వరితగతిన పొందవచ్చు. అన్ని సందేహాలు మరియు విచారాలు కోసం అమేజాన్ పే బ్యాలెన్స్ 24 గంటల సహాయానికి వీలు కల్పిస్తుంది.

# మూడవ సారి మోడీని ప్రధాని చేయడమే లక్ష్యం

**-80శాతం హిందువుల మనోభావాలు కాపాడి అయోధ్య నిర్మాణం**

**- రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్**

**-చేవెళ్లలో విజయసంకల్ప బస్సుయాత్ర విజయవంతం**

చేవెళ్ల, మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 21) ఃమూడవ సారి మోడీని ప్రధానిగా చేయడమే బీజేపీ కార్యకర్తల లక్ష్యమని జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. విజయ సంకల్ప బస్సుయాత్రలో భాగంగా బుధవారం రాత్రి చేవెళ్ల మండల కేంద్రానికి చేరుకుంది. ఈవిజయ సంకల్పయాత్రకు ముఖ్యఅతిథులుగా రాజ్యసభ్యులు, జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షులు డాక్టర్ కె.లక్ష్మణ్, మధ్యప్రదేశ్ ఇంచార్జి మురళిదర్‌రావు, కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట్‌రమణారెడ్డి హాజరై కార్యకర్తలనుద్దేశించి ప్రసంగించారు. ఈసందర్భంగా డా.కె.లక్ష్మణ్ మాట్లాడుతూ....మోడీ దేశాభివృద్ధితో పాటుచరిత్రాత్మక నిర్ణాయాలు తీసుకున్నారని తెలిపారు. 80శాతం హిందువుల మనోభావాలు కాపాడి అయోధ్యలో రామమందిరం నిర్మించారన్నారు. 80శాతం హింధువులను కాంగ్రెస్ అగోరవపర్చిందని మండిపడ్డారు. పదేళ్ల మోడీ పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ఇంటింటికి తెలపాలన్నారు. కాంగ్రెస్ హయంలో 12లక్షల కోట్ల కుంభకోణాలు, అకాశం, భూమి, సముద్రాల్లో అవినీతిలకు పాల్పడిందని విమర్శించారు. మచ్చలేని నాయకుడు, నీతినిజాయితీగా పనిచేసింది నరేంద్రమోడీ అని తెలిపారు. తన బిడ్డల రాజకీయాల కోసం కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పాటుపడుతుందని, కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లకు ఎజెండా లేదని విమర్శించారు. కుటుంబాల కోసం పనిచేసేది కాంగ్రెస్, బీఆర్‌ఎస్ అని, దేశం కోసం పనిచేసేది బీజేపీ అని తెలిపారు. కల్వకుంట్ల కుటుంబం వేల కోట్లకు పడగలేత్తిందన్నారు. బీజేపీ, బీఆర్‌ఎస్‌పై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తుందని విమర్శించారు. బీఆర్‌ఎస్‌ను రాజకీయంగా భూస్థాపితం చేస్తామన్నారు.

# నాలుగు కొత్త ఫ్లేవర్లతో సఫోలా ఓట్స్




హైదరాబాద్,మేజర్ న్యూస్ : మారికో ఫ్లాగ్షిప్ బ్రాండ్-సఫోలా నాలుగు కొత్త ఫ్లేవర్లతో ఓట్స్ను తీసుకొచ్చింది. వీటిలో నట్టి చాక్లెట్, యాపిల్ 'ఎన్' ఆల్మండ్స్, స్పైసీ మెక్సికనా,చీజీ ఇటాలియాల రుచులు ఉంటాయి.అల్పాహారాన్ని ఇవి ఎంతో అనువుగా ఉంటాయని కంపెనీ తెలిపింది.వీటిని చాలా తక్కువ సమయంలో వండవచ్చని తెలిపింది.సఫోలా మసాలా ఓట్స్ మొత్తం ఆరు ఫ్లేవర్లలో దొరుకుతాయని తెలిపింది.

# సామాజిక బాధ్యతగా జిల్లా అభివృద్ధికి భాగస్వాములు కావాలి

### : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద జిల్లాలోని పరిశ్రమల యాజమాన్యాలు , సామాజిక బాధ్యతగా సి ఎస్ ఆర్ నిధులు అందజేసి జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి పరిశ్రమల ప్రతినిధులను కోరారు. బుధవారం క్యాంపు కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లాలోని వివిధ పరిశ్రమల ప్రతినిధులు సి ఎస్ ఆర్ నిధుల జిల్లా పర్యవేక్షణ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పరిశ్రమల యాజమాన్యాలు కంపెనీ అక్ట్ మేరకు సామాజిక బాధ్యతగా జిల్లా అభివృద్ధికి సిఎస్ఆర్ నిధులను అందించి సహకరించాలన్నారు. సి ఎస్ ఆర్ నిధుల వినియోగంలో స్థానికంగా కంపెనీ ఉన్న ప్రాంతానికి, జిల్లాకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఆయా కంపెనీలకు గత ఐదు సంవత్సరాలలో వచ్చిన ప్రాఫిట్ సి ఎస్ అర్ కింద జిల్లాలో వెచ్చించిన నిధులకు సంబంధించి వివరాలు అందించాలని తెలిపారు. పరిశ్రమలు తమ నెట్ ప్రాఫిట్ లో రెండు శాతం సి ఎస్ ఆర్ కింద నిధులు జిల్లా లో విద్య , వైద్యం కోసం ఖర్చు ఇవ్వాల్సి ఉంటుందని, కంపెనీ వారీగా ఇప్పటివరకు ఎంత ఇచ్చారు ఇంకా ఎంత ఇవ్వాల్సి ఉందన్నది, ప్రతి సంవత్సరం వారి వివరాల నివేదికను సిఎస్ఆర్ నోడల్ అధికారులు అందించాలని ఆమె సూచించారు. పరిశ్రమలు ఆ ప్రాంతంలో ఉన్న ప్రజల అవసరాలను గుర్తించి ఆ మేరకు సౌకర్యాలను కల్పించేందుకు సహకరించాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జిఎం ప్రశాంత్, జిల్లావిద్యాశాఖాధికారి ఎస్ వెంకటేశ్వర్లు , పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రాజేశ్వర్, బీసీ వెల్ఫేర్ అధికారి జగదీష్, ఎస్టీ వెల్ఫేర్ అధికారి ఫిరంగి, ఎస్ సి వెల్ఫేర్ అధికారి అఖిలేశ్వర్ రెడ్డి, ఎక్సైజ్ అధికారి నవీన్ చందర్ జిల్లాలోని వివిధ పరిశ్రమల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవోకు ఘనంగా ఆత్మీయ వీడ్కోలు

### ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ రవీందర్ గౌడ్

జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం అభివృద్ధి అధికారి రాములు ఆత్మీయ వీడ్కోలు సభను బుధవారం మండల పరిషత్తు కార్యాలయంలో నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి ఎంపీపీ రవీందర్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై బదిలీపై వెళ్తున్న ఎంపీడీవో రాములు ఘనంగా సన్మానించారు. అనంతరం ఎంపీపీ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ... గత రెండు సంవత్సరాలుగా జిన్నారం మండలంలో ఎంపీడీవో గా రాములు అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు. ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో బదిలీలు సర్వసాధారణమేనని ఇదే స్ఫూర్తితో వెళ్లిన చోట కూడా మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన అరుణారెడ్డిని ఎంపీపీ రవీందర్ గౌడ్ తో పాటు కార్యాలయ అధికారులు సిబ్బంది ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జనాభాయి ,ఎంపీవో సంతోష్ కుమార్, సూపరిండెంట్ రాములు,కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, బర్త్ డే కృష్ణ నరేందర్ గౌడ్, నరేష్ సెక్రటరీలు మండల పరిషత్ కార్యాలయ అధికారులు సిబ్బందితోపాటు ఎంఆర్సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీదేవి భూదేవి శ్రీ వేంకటేశ్వర స్వామి 17వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం పురపాలక సంఘంలోని శ్రీ భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి 17వ బ్రహ్మోత్సవాలు వార్షికోత్సవాలు ఈనెల 29 నుండి మార్చి 2 తేదీ వరకు అత్యంత వైభవంగా ప్రారంభం అవుతాయని బ్రహ్మోత్సవాల ఏర్పాట్లకు ముస్తాబు అవుతోందని, భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని పెద్ద ఎత్తున భక్తులు,గ్రామ పెద్దలు పాల్గొని జయప్రదం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

గుమ్మడిదల మేజర్ న్యూస్:గుమ్మడిదల మండలం బొంతపల్లి 33/11 కెవి సబ్ స్టేషన్ లో మరమతులు కారణంగా గురువారం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు బొంతపల్లి ఏఈ రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. నేడు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

# ఉపాధి హామీ పథకంలో నిర్లక్ష్యం వహిస్తే తగదు

### తూప్రాన్ మండలంలో ఉపాధి హామీ పనుల్లో 1'19,408 రూపాయలు దుర్వినియోగం

### అడిషనల్ పీడీవి రోజా

తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మండలంలోని బుధవారం ఉపాధి హామీ పథకంలో సెక్రెటరీ టి ఏ ఫీల్డ్ అసిస్టెంట్లు రికార్డులను ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తుండాలని అడిషనల్ పీడీ విరోజా తెలిపారు తూప్రాన్ మండల కేంద్రంలో ఉపాధి హామీ పథకం పద్నాలుగు విడత సామాజిక తనిఖీ ప్రగతి నివేదిక సమావేశంలో ఆమె మాట్లాడారు ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ అసిస్టెంట్లు సెక్రెటరీలు తో సహా అందరూ అధికారులు ఉపాధి హామీ పథకం అమలుపై నిర్లక్ష్యం బద్ధకం వహిస్తున్నారని నిర్లక్ష్యం తగదని ఆమె హెచ్చరించారు సామాజిక తనిఖీలు 1,19,408 రూపాయలు దుర్వినియోగం అయ్యాయని సంబంధిత రికార్డులు అందజేస్తే తగ్గే అవకాశాలు ఉన్నాయని తెలిపారు అలాగే అధికారుల నిర్లక్ష్యానికి 7000 రూపాయలు ఫైన్ తీసినట్లు ఆమె తెలిపారు ఇంత నిర్లక్ష్యంగా వహించిన అధికారులను ఆమె తీవ్రంగా మందలించారు ఇక్కడ రూల్ కార్ చేయడం లేదని రిజిస్టర్ రిజిస్టర్లు రాయడం లేదని సెక్రెటరీ ఫీల్డ్ ఆఫీసర్లు వెరిఫికేషన్ చేయలేదని ఎంపీడీవో ఎంపీవోలు కూడా కనీసం తనిఖీలు కూడా చేయకపోవడం వారి నిర్లక్ష్యాని ఆమె మందలించారు మల్కాపూర్ లో లక్ష మొక్కలలో పదివేల మొక్కలు కూడా లేవని కనీసం నీరు పోయడం లేదన్నారు ప్రతి గ్రామంలో ప్రతి నెల చివరి శుక్రవారం రోజున రోజు కార్ దివస్ జరపాల్సి ఉండగా ఒక్కరు కూడా జరుపకపోవడాన్ని ఆగ్రహం వ్యక్తం చేశారు రోజుగా దివస్ రోజున అన్ని సమస్యలను చర్చించడానికి అవకాశం ఉంటుందని అలాంటిదే జరుపుకపోవడం అధికారులు పట్టించుకోకపోవడం నిదర్శనం అన్నారు క్రీడా ప్రాంగణాలలో పనులు చేయకుండా పనులు చేసినట్లు బిల్లులు డ్రా చేశారని రికవరీ చేస్తామని అన్నారు అధికారులకు కనీసం సంతకాలు పెట్టడానికి కూడా బద్ధకం మంచిది కాదన్నారు కొన్ని గ్రామాలలో 90 95 శాతం మొక్కలు సంరక్షించడం సిబ్బందిని అభినందించారు ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సామాజిక తనిఖీ ఉన్నదని తెలిసినప్పటికీ సామాజిక తనిఖీ సిబ్బంది రెండు రోజుల్లో మీ తప్పులను ఎత్తి చూపారని వచ్చే సమావేశానికి అధికారులు రికార్డులను సరిచూసుకొని ఎలాంటి తప్పులు లేకుండా రావాలని అన్నారు కనీసం సంతకం పెట్టడానికి కూడా బద్ధకం సిబ్బందికి తగదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో అంబుడ్స్ మెన్ ప్రభాకర్ హెచ్ఆర్ రాజేందర్ రెడ్డి ఎంపీడీవో వెంకటేశ్వర్ రెడ్డి ఎస్ ఆర్ పి శ్రీకాంత్ ఎంపీపీ గడ్డి స్వప్న వెంకటేష్, సెక్రటరీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ అసిస్టెంట్లు సిబ్బంది పాల్గొన్నారు

# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



పెద్ద శంకరంపేట, మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి ధూపదీప నైవేద్య అర్చక సంఘం అధ్వర్యంలో పాలా అభిషేకం నిర్వహించారు. బుధవారం స్థానిక శివాలయం లో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రికి రేవంత్ రెడ్డికి ధూప దీప నైవేద్యం లో పనిచేస్తున్న కొత్త గా ఎన్నికైన వారికి ఐదు నెలల వేతనాలను విడుదల చేయడంతో పాటు అర్చకుల సమస్యలు పరిష్కరిస్తారని తెలుపడంతో వారు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర అర్చక సంఘం ఉపాధ్యక్షులు గుడి చంద్రశేఖర్ శర్మ, అర్చకులు మహేష్ శర్మ, కృష్ణ శర్మ, సంగమేశ్వర శర్మ గిరిధర్ కుమార్, వేణు, సంతోష్ శర్మ , రామాచారి, దత్తాత్రేయ స్వామి తదితరులు ఉన్నారు.

# 17 మున్సిపల్ దుకాణాలను లీజు పద్ధతి నా కేటాయింపు.

### జిల్లా మైన్స్ అధికారి జయరాజు,



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; మెదక్ మున్సిపాలిటీ పరిధిలోని పాత బస్టాండ్ వద్ద గల 17 మున్సిపల్ దుకాణాలను లీజు పద్ధతి నా కేటాయించడం కొరకు బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జిల్లా మైన్స్ అధికారి జయరాజు,జిల్లా పరిశ్రమల మేనేజర్ కృపమూర్తి పరిశీలకులుగా బహిరంగ వేలం నిర్వహించడం జరిగింది. మున్సిపల్ దుకాణములు లీజుపై కేటాయించుట కొరకు మొత్తం 58 మంది దరఖాస్తు చేసుకోవడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ తెలియజేశారు. బహిరంగ వేలంలో అధిక పాట పాడి మున్సిపల్ దుకాణాలను దక్కించుకున్న వారు.ప్రవీణ్ కుమార్ 33,700 .రామచందర్ 16,700.విద్యాధర్ గౌడ్ 26,600 శోభారాణి 9,500.రాజేష్ లాల్ 6,800.సయ్యద్ సహాబ్ సాజిద్ 28,700.అలీ ఆసాన్ కుర్రో 30,000.వెన్నెల స్లం సమాఖ్య 9500,సాగర్ 55,100,హరికృష్ణ 31000, రాహుల్ 54,500, రియాజుద్దీన్ 37,500,సత్తార్ అలీ 27,500, ఆయాజ్ అలీ 37,600,పల్లె బాలరాజు 47,200, పూజ ఎస్ హెచ్ జి 26,000,కిషన్ 35, 400, లు దక్కించుకున్నారని మున్సిపల్ కమిషనర్ జానకిరామ్ సాగర్ తెలియజేశారు.

